నేడు కామారెడ్డికి ప్రియాంకగాంధీ, సీఎం రాక

- ఉదయం జన జాతర సభ రద్దు.. 3 గంటలకు రోడ్ షో

నవతెలంగాణ-కామారెడ్డి

నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రియాంకగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం తలపెట్టిన జనజాతర సభను రద్దు చేసి మధ్యాహ్నం 3:00 గంటలకు కామారెడ్డి పట్టణంలోని రైల్వేస్టేషన్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రోడ్ షో ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి సిరిసిల్ల రోడ్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి జయప్రకాష్ నారాయణ విగ్రహం, సుభాష్ రోడ్ నందు కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. అందులో ప్రియాంక గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితరులు ప్రసంగించనున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

డీఎంఅండ్‌హెచ్‌వో లైంగిక వేధింపులు

నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టిన వైద్య సిబ్బంది

నవతెలంగాణ-రామారెడ్డి



నల్లబ్యాడ్జీ ధరించి విధులు నిర్వహిస్తున్న వైద్యులు

కామారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు వైద్యసిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తీరును నిరసిస్తూ శుక్రవారం పీహెచ్‌సీలో వైద్యులు నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. కామారెడ్డి డీఎంఅండ్‌హెచ్‌వో మహిళా వైద్యులతో, సిబ్బందితో కొన్ని నెలలుగా నుండి వ్యక్తిగత వివరాలు కోరడం, అనుచిత పదాలతో, అనవసరంగా తాకటం, వ్యక్తిగతంగా ఫోన్ చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాడని వైద్యులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి డీఎంహెచ్‌వోపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గాలివాన బీభత్సం

- నేల కూలిన విద్యుత్ స్తంభాలు, ఇంటి పై కప్పు
- తడిచిన ధాన్యం

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలుల ధాటికి స్తంభాలు, చెట్లు నేలకూలాయి. పలుచోట్ల వరి ధాన్యం తడిచి ముద్దయింది.

రామారెడ్డి : కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో అన్నారం, స్కూల్ తండా, బట్టు తాండ, జగదాంబ తండా తోపాటు గొడుగు మర్రి తాండ పరిధిలో శుక్రవారం గాలివాన బీభత్సం సృష్టించింది. స్కూల్ తండాలో ఇంటి పైకప్పులు ఎగిరిపడ్డాయి. తూంపల్లి- కామారెడ్డి రోడ్డుపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరకడంతో విద్యుత్ తీగ రహదారిపై, నివాస ఇండ్లపై నుండి పడ్డాయి. విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.



రామారెడ్డి : విరిగిపడ్డ వృక్షం

వర్షంతో రైతుల్లో ఆందోళన

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల్లో రెండు మూడు రోజులగా కురుస్తున్న తేలిక పాటి వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పండించిన వడ్లు కోనుగోలు కేంద్రంలోనే ఉండిపోయాయి. హమాలీలు లేక కోనుగోలు కేంద్రాల వద్ద వడ్లు నిలిచి పోయాయి. మొక్కజొన్న పంటలు ఆరబెట్టారు. ఉరుములు మెరుపులు ప్రారంభం కాగానే రైతులు కొనుగోలు కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. పంట పండించడం ఒకెత్తయితే దాన్ని అమ్మి రైస్‌మిల్‌కు తరలించడం మరో ఎత్తు అవుతుందని రైతులు వాపోతున్నారు.

మిర్చి, కొత్తిమీర్ పంటకు నష్టం.. విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు

ధర్పల్లి : మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం అరగంటకు పైగా వర్షం బీభత్సం సృష్టించింది. వర్షంతో పాటు గాలి, రాళ్లతో కూడిన వర్షానికి సుమారు 20 విద్యుత్ స్థంబాలు విరిగి విద్యుత్ నిలిచి పోయినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. మరమ్మతులు చేపట్టుతున్నట్లు వెల్లడించారు. కాగా వర్షానికి రైతులు పండించిన కొత్తి మీర్, మిర్చి, మామిడి పంటకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర కూరగాయల చెట్లు విరిగి నష్టం వాటిల్లినట్టు మండల కేంద్రానికి చెందిన మిట్టపల్లి ప్రవీణ్ అనే రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు. విరిగిన స్థంబాలకు గుర్తిస్తూ విద్యుత్ పునరుద్దరణ పనులు చేపట్టేందుకు విద్యుత్ సిబ్బంది సన్నద్ధమైయ్యారు.



ఆరబెట్టిన చోట ధాన్యంపై కప్పిపెట్టిన పట్టాలు



ధర్పల్లిలో విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు

రాష్ట్రానికి అన్యాయం చేసిన
బీజేపీని ఓడిద్దాం

- సీపీఐ(ఎం) పిలుపు
- ప్రతిపక్ష పార్టీల రాష్ట్రాల పట్ల కక్ష : ఎమ్మెల్యే మదన్‌మోహన్
- సీపీఐ(ఎం) రూపొందించిన 'బీజేపీ బంధీఖాన నుంచి దేశాన్ని విముక్తిం చేద్దాం' బుక్‌లెట్ విడుదల

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



సీపీఐ(ఎం) రూపొందించిన బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, సీపీఐ(ఎం) నాయకులు

తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన బిజెపిని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థి అయిన సురేష్ షెట్కర్ గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రూపొందించిన 'బిజెపి బంధీఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' ఎన్నికల బుక్ లెట్‌ను శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుతో కలిసి విడుదల చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, వెంకట్‌గౌడ్ మాట్లాడారు. అభివృద్ధి నిధులు పథకాలు ప్రాజెక్టుల మంజూరు సహా అన్ని అంశాల్లోనూ తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్షను ప్రదర్శించి అన్యాయం చేసిందని అన్నా రు. కాబట్టి బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఐటిఆర్, బయ్యారం ఉక్కు కర్మాగారం లాంటి ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ఎన్ని పోరాటాలు చేసినా స్పందించలేదన్నారు రాష్ట్రంలో ఏర్పాటు చేయవలసిన గిరిజన యూనివర్సిటీని పట్టించుకోకపోవడం వల్ల విద్యార్థుల పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీని సైతం మహారాష్ట్రకు తరలించి కార్మికులు ప్రజలకు ఉపాధి లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఒక్క జాతీయ పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. ఫార్మాసిటీ, డిఫెన్స్, కారిడార్, నిమ్స్ ఏర్పాటు జాతీయస్థాయి చేనేత పరిశోధన కేంద్రం లాంటి ప్రాజెక్టులకు ఎన్నిసార్లు నిధులు అడిగినా కేంద్ర ప్రభుత్వం మొండి చూపించిందని అన్నారు. అన్ని రకాలుగా తెలంగాణ పట్ల వివక్షతను ప్రదర్శిస్తూ అన్యాయం చేసిన బిజెపికి రాష్ట్రంలో ఓట్లు అడిగిన కనీస నైతిక అర్హత లేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మూడున్నర లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 37 వేల కోట్ల రూపాయలు కేటాయించి చట్టాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు ఒక రకమైన న్యాయం ప్రతిపక్షపాలిత రాష్ట్రాలకు మరొక రకమైన న్యాయం చేస్తూ తెలంగాణను తీవ్ర అన్యాయానికి గురి చేసిన బిజెపిని ఓడించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ గారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు లింగంగౌడ్, మండల నాయకులు ప్రభు ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ 144 సెక్షన్ అమలు

- నేటి నుంచి వైన్స్‌లు బంద్

నవతెలంగాణ-ముప్కాల్

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఇట్టి విషయాన్ని మండలంలోని ప్రజలు గ్రహించాలని శుక్రవారం రోజు సాయంత్రం విలేకరుల సమావేశంలో ముప్కాల్ ఎస్ఐ భాస్కరా చారి తెలిపారు. శనివారం రోజు సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలు, రాజకీయ నాయకుల విగ్రహల మూసివేత, మద్యం దుకాణాలు తదితర కార్యక్రమాలపై నిషేధం ఆముల్లోకి వస్తుందని అన్నారు. 13వ తేదీ సాయంత్రం వరకు మద్యం షాపులు మూసి ఉంచాలని సూచించారు. గుంపులుగుంపులుగా నలుగురు ఒకచోట ఉండకూడదని పేర్కొన్నారు. మండల ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించాలని విజ్ఞప్తి చేశారు..

ప్రయివేటు ఆస్పత్రిలో బాలింత మృతి

- వైద్యుల నిర్లక్ష్యమంటూ కుటుంబీకుల ఆందోళన

నవతెలంగాణ-ఆర్మూర్



మృతిచెందిన సుమలత

ప్రయివేటు ఆస్పత్రిలో మగశిశువుకు జన్మనిచ్చి బాలింత మృతిచెందింది. కాగా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే బాలింత మృతిచెందిందని కుటుంబీకులు ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద గల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన పిట్ల సుమలతకు రెండో కాన్పులో సిజిరియన్ చేయగా మగ శిశువుకు జన్మనిచ్చింది.

వివరాలు మెయిన్‌లో..

తరలించేందుకు సిద్ధంగా ఉన రేషన్ బియ్యం పట్టివేత

- రెండు వాహనంలో 70 క్వింటాళ్లు స్వాధీనం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



బియ్యం, వాహనం స్వాధీనం

అక్రమంగా తరలించడానికి సిద్ధంగా రెండు వాహనాల్లో 70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, రెండు వాహనాలు సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు శుక్రవారం తెలిపారు. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా దందా జోరుగా సాగుతుం దని విశ్వసనియ సమాచారం మేరకు హైదరాబాద్ సివిల్ సప్లై కి చెందిన ఎన్ఫోర్స్ మెంట్ అండ్ టాస్క్ ఫోర్స్ ప్రత్యేక బృందం అధికారులు శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకొని రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్నరెండు వాహనంలో 70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని రెండు వాహనాలను బియ్యాన్ని సీజ్ చేశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందంలో ఎన్ఫో రేస్మెంట్ టాస్క్ ఫోర్స్ ఓఎస్డి శ్రీధర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్లు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మయ్య ఉన్నారు.

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఈవీఎంల తరలింపునకు కట్టుదిట్టమైన భద్రత
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారు. మోడలింగ్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈవీఎంల తరలింపునకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఇటీవలే శాసన సభ ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని సీఈఓ ప్రస్తావిస్తూ, ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలను మరింత మెరుగైన రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్ లను వేరు చేస్తూ, సంబంధిత సెగ్మెంట్లకు పంపించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినా ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి తడిసిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాజకీయాలపై అమితాసక్తి

- బోధన్‌లో జోరుగా బెట్టింగ్‌లు

నవతెలంగాణ-బోధన్

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పట్ల సర్వత్రా ఉత్కంఠ నెలకొనగా.. బోధన్‌లో మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంటున్న రాజకీయా పరిణామాలపై పెద్దఎత్తున చర్చలు చోటుచేసుకుంటున్నాయి. బోధన్ మండలంలోని పరిసర గ్రామాలలో పలు గ్రామాల ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. బోధన్ మండలంలోని పలు గ్రామాలలో ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చి ఇక్కడ స్థిరపడినవారు ఆంధ్ర రాజకీయాలపై ప్రతిరోజు చర్చించుకుంటున్నారు. ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు వారి ప్రసంగాలు ఎన్నికల ప్రచారంపై ఆంధ్రాలో అమలు చేస్తున్న పథకాలు పరిపాలనపై మాట్లాడుకుంటున్నారు. అలాగే టిడిపి ప్రభుత్వం హయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఆయన పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జరిగే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి విజయం సాధిస్తుందా లేదా అంటూ జోరుగా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దాంతో ఆంధ్ర ప్రాంతవాసుల గ్రామాలలో ఆసక్తికర రాజకీయాలు నెలకొన్నాయి. తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న ఈ ఎన్నికల కంటే ఆంధ్రాప్రాంత రాజకీయాలపై ఎక్కువగా ఆసక్తి కనబడుతున్నట్టు తెలుస్తుంది. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్, వివేకానంద హత్య రాజకీయాలు, ప్రస్తుతం ప్రజల వ్యతిరేకత, అలాగే కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల వైయస్ జగన్ పై విమర్శిస్తున్న తీరుపై ఈ ప్రాంతంలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి.

కష్టమొకరిది.. ప్రతిఫలం మరొకరికి

- కేసీఆర్ పాలన పట్ల మాజీ మంత్రి మండవ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



సమావేశంలో మాట్లాడుతున్న మండవ వెంకటేశ్వర్‌రావు

నష్టాలను కాంగ్రెస్ పార్టీ బరించి, పోరాటాలు యువకులు చేసి తెచ్చుకున్న ఫలితాలను కేసీఆర్ అనుభవించాడని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు అన్నారు. కష్టం ఒకరు చేస్తే ప్రతిఫలం ఇంకొకరు పొందారని అన్నారు. నిజామాబాద్‌లోని ఓ హోటల్‌లో మంత్రి బోస్ రాజు, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ పత్రిక సమావేశంలో మాజీ మంత్రి బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్‌రెడ్డి, ఎంఎల్సి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మిగులు రాష్ట్రంగా తెలంగాణను అప్పగిస్తే ఇప్పుడు దానిని అప్పుల రాష్ట్రంగా మార్చడని, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రెండు సవాళ్లు వున్నాయని ఒకటి అప్పులను చేస్తుస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నేర్చాలని ఇలాంటి పరిస్థితుల్లో కూడా రేవంత్ రెడ్డి ఎంతో బలమైన నమ్మకంతో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారని అన్నారు. కేసీఆర్ 7500 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి, 45 వేల కోట్ల బిల్లులు అన్ని శాఖల్లో పెండింగులో పెట్టారని ఆయన అన్నారు. కేసీఆర్ దిగిపోతు 7500 వేల కోట్ల రూపాయలు రైతు బంధు వేశామని చెప్తున్నాడని మరి రైతుల ఖాతాలో డబ్బులు రాలేవు ఆ డబ్బులు బీఆర్ఎస్ నాయకులే తీసుకెళ్లారని విమర్శించారు.

రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల ఇవ్వాల్సి ఉందని, పాత పథకం నడుస్తున్నందున అదే పద్ధతిలో రెండు పర్యాయాలు చెల్లించామని, వచ్చే సాగులో 7500 చొప్పున చెల్లిస్తామని స్పష్టంచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో వంద శాతం రైతు బందు వేశామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిన ఉపాధి హామీ కూలీకి ప్రస్తుతం 200 రోజువారి కూలీని ఉందని దీనిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 400 రూపాయలకు పెంచుతుందని ఆయన అన్నారు. కుల గణన చేసి ప్రతి వ్యక్తి సామాజిక న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా కర్ణాటక మంత్రి బోస్ రాజు మాట్లాడుతూ ఎన్నికలలో పార్టీలు హామీలు ఇవ్వడం సహజమేనని కానీ మొదటిసారి దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్యారంటీ అనే పదాన్ని ఇచ్చిన హామీలకు గ్యారెంటీ కార్డును ఇచ్చింది కర్ణాటక రాష్ట్రంలో అని, దానికి వచ్చిన స్పందన చాలా బాగుందని ముఖ్యంగా మహిళలు యువకులు సానుకూలంగా స్పందించాలని ఆయన అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీ ల మేరకు 56 వేల కోట్ల రూపాయలతో గ్యారంటీలను అమలు చేశామని ఆయన అన్నారు. అదే పద్ధతిలో గ్యారంటీలను తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చి ఎన్నికలలో విజయం సాధించామని, పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హాందన్, ప్రేమలత అగర్వాల్, కేశ వేణు, గంగారెడ్డి పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకవుతా
- మీట్ ది ప్రెస్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

'ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అ హామీలు మర్చిపోయింది. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు. నేను ఎంపీగా గెలిస్తే కొట్లాడి నిధులు తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని' బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మీట్ ది ప్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'మోదీ మానియా ఏమీ లేదు. కొందరు బీజెపి నాయకులే దీన్ని పుట్టిస్తున్నారు. అర్వింద్ ముఖ్యం కాదు మోదీ ముఖ్యమని అంటున్నారు. అరవింద్ ఒక్కరోజు కూడా జిల్లా సమస్యలు పార్లమెంటులో ప్రస్తావించలేదు. లోకల్ మానిపెస్టో కూడా ఆయనకు లేదు. గత ఎన్నికల్లో అర్వింద్ ఇచ్చిన పసుపు బోర్డు, గల్ఫ్ బోర్డ్, స్కిల్ డెవలప్‌మెంట్ , షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడం వంటివేమీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఎంపి నిదులు ఎవరికిచ్చారో తెలియని పరిస్థితి ఉందని అభివృద్ధి చేయని అసమర్థుడు అర్వింద్ అని మండిపడ్డారు. మోదీ ప్రజలకు చేసింది శూన్యమన్న బాజిరెడ్డి బీఆరెస్ ప్రభుత్వం మూడున్నర లక్షల అప్పు తెచ్చినా అభివృద్ధి చేసిందని వివరించారు. 50 లక్షల కోట్ల ఆస్తులు పెంచారన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తానని, 2 కోట్ల ఉద్యోగాలు యువతకు ఇస్తామని చెప్పిన మోదీ ఆ మాట మరిచి వంద లక్షల కోట్ల అప్పులు చేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారని ధ్వజమెత్తారు. ప్రశ్నించే వారిని మోదీ ప్రభుత్వం జైల్లో పెడుతుందన్నారు. హిందూత్వం పేరిట అరవింద్ ప్రజలను రెచ్చగొట్టడం తప్ప ఐదేళ్లలో చేసింది శూన్యమ న్నారు. గెలిస్తే పసుపుబోర్డు గెజిట్ ఆచరణలో నిజమయ్యేలా చూస్తానని గల్ఫ్ పాలసీతీసు కువస్తానని అన్నారు. రైల్వేరంగం అభివృద్ధికి కృషి చేస్తానన్న బాజిరెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తీలుకు వస్తానని స్మార్ట్ సిటీ కోసం కృషి చేస్తానని అన్నారు. 'రెండు పార్టీలకు ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతారు. మెజారిటీ సీట్లు బీఆరెస్ గెలుస్తుంది. కాంగ్రెస్ మైనారిటీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుంది. మూడోస్థానంలో ఉన్న కాంగ్రెస్ కు ఓటేస్తే బీజెపి గెలుస్తుంది అందుకే. సెక్యులర్ పార్టీ అయిన బీఆరెస్‌కు ఓటేయాలి. మైనార్టీల సంక్షేమం కోసం బీఆరెస్ ప్రభుత్వం చాలా చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నకిలీ సెక్యులర్' అని అన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

కబడ్డీలో విజేత జట్లకు బహుమతులు


విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల
మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో ఈ నెల 8,9 తేదీల్లో స్టేట్ రిఫరీ అనిల్ ఆధ్వర్యంలో ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ జరిగింది. ఇందులో వేల్పూర్ జట్టు మొదటి స్థానం, కోరుట్ల జట్టు రెండవ స్థానం, కరీంనగర్ జట్టు మూడవ స్థానంలో గెలుపొందటంతో వారికి జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్, సంజీవ్, రాజేశ్వర్, శ్రీకాంత్, సాయిలు, సుమన్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-సిరికొండ
మండలంలోని వర్జిన్ తండాకు చెందిన బాదావత్ రవి(42)కరెంటు స్థంభంపై విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ రమేష్ వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం తన పొలం వద్ద బోర్‌కు కరెంటు కనెక్షన్ ఇవ్వడానికి ట్రాన్స్ ఫార్మర్ ఆఫ్ చేసి కరెంటు స్థంభం ఎక్కి మరమ్మత్తులు చేపట్టారు. అదే తాండాకు చెందిన బానవత్ గణపతి తన పొలం వద్ద గోడ నిర్మిస్తున్నాడు. గోడకు నీరు పట్టడానికి ట్రాన్స్ ఫార్మర్ ఆఫ్ ఉన్న విషయం తెలియక ఆన్ చేశాడు. స్థంభం పైన ఉన్న బాదావత్ రవి విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

ఓటర్లకు అన్ని సదుపాయాలు కల్పించాలి


పోలింగ్ స్టేషన్‌లను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-బాల్కొండ
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ ఎన్నికల పరిశీలన అధికారి ఎలిస్ వజ్ ఆర్ ఐఏఎస్ శుక్రవారం మండలంలోని శ్రీరాంపూర్, చిట్టాపూర్, బోదేపల్లి, వన్నెల్ బి, బాల్కొండ, కిసాన్ నగర్ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. ఈ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఎస్ఐ కే.గోపి, డిప్యూటీ తహశీల్దార్ వినోద్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల కేంద్రాల్లోని పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ శుక్రవారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లోమౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అబ్జర్వర్ వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు ఉన్నారు.

సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి


వాలీబాల్, వాలీబాల్ నెట్లు అందజేస్తున్న ముత్తెన్న

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంపికయ్యే విధంగా సమ్మర్ కోచింగ్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ముత్తెన్న అన్నారు. మండలంలోని మాదాపూర్ పాఠశాలలో వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ముత్తెన్న శుక్రవారం సదర్శించారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో మాదాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ కోచింగ్ క్యాంపులో భాగంగా నేడు యువజన క్రీడా అధికారి ముత్తెన్న ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు వాలీబాల్, వాలీబాల్ నెట్లు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకొని రాబోయే రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంపికయ్యే విధంగా మెళకువలు నేర్చుకోవాలని వారికి వివరించారు. కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ వెంకటేష్ గౌడ్ విజేత యూత్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రీడా మెళకువలు నేర్చుకోవాలి


బేస్‌బాల్ శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులు

నవతెలంగాణ-సిరికొండ
విద్యార్థులు క్రీడా మెలుకువలు నేర్చుకొని, నైపుణ్యం కల్గిన క్రీడకారులుగా తయారు కావాలని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్ అన్నారు. శుక్రవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సత్యశోధక్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న వేసవి బేస్ బాల్ శిక్షణ శిబిరాన్ని గంగామోహన్, బేస్ బాల్ జిల్లా కోచ్ హెచ్. అనికేత్ సందర్శించారు. ఈ సందర్భంగా గంగామోహన్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బేస్ బాల్‌లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ రీజినల్ ఛాంపియన్లుగా నిలవడం అభినందనీయమని విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో నైపుణ్యాలను మెరుగు పరుచుకొని అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని అన్నారు. జిల్లా కోచ్ హెచ్. అనికేత్ విద్యార్థులకు బేస్‌బాల్ భౌతిక, సాంకేతిక నైపుణ్యాలను తెలిపారు. జిల్లా కోచ్ హెచ్.అనికేత్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య సన్మానించారు. కార్యక్రమంలో సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య, పీఈటీలు అనిల్ సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు

నవతెలంగాణ-బాల్కొండ
మండల కేంద్రంలోని మోడల్ జూనియర్ కళాశాలలో 2024-2025 ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైందని శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. ప్రవేశానికి ఎలాంటి రుసుం చెల్లించే అవసరం లేదని అన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు టీఎస్ మోడల్ స్కూల్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ ఈనెల 31 వరకు కొనసాగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ శంకర్ కోరారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి : ఎస్‌కేఎం



మాట్లాడుతున్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
మతోన్మాద, మనువాద విధానాలను అమలుచేయాలని చూస్తున్న బీజేపీని ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎస్‌కేఎం నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం నాందేవ్‌వాడలో "సంయుక్త కిసాన్ మోర్చా" (ఎస్కేఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో (ఎస్కేఎం) రాష్ట్ర కన్వీనర్ వి.ప్రభాకర్, జిల్లా కన్వీనర్ పెద్ది వెంకట్రాములు, భాస్కర్, సాయి రెడ్డి, దేవనూర్ రాజన్న, గంగారెడ్డి మాట్లాడారు. రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం చేసే విధానాలు అవలంభిస్తున్న మోడీ మీకెందుకు ఓటేయాలని ప్రశ్నించారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాల వల్ల 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, కార్పొరేటు సంస్థలకు లాభంచేకూర్చే విధానాల వల్ల వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. రైతులతో 70 శాతం ఉన్న వ్యవసాయ కూలీలు కూడా పనిని కోల్పోయి భవిష్యత్తులో వీధిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీని ఓడించాలని అన్నారు. మనువాద విధానాలను బహిరంగంగా అమలు చేస్తున్నందుకు మహిళల ఓట్లను అడిగే హక్కు లేదని అభిప్రాయపడ్డారు. కాబట్టి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని రైతాంగం, కూలీలు, మహిళలకు పిలుపునిచ్చారు.

రైతుల మోసం చేసిన అభ్యర్థులను ఓడించాలి

- రైతు ఐక్య కార్యాచరణ కన్వీనర్ల డిమాండ్


అభివాదం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మోర్తాడ్
2019 ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ఎంపీ అరవింద్, మోడీని ఓడించాలని రైతు ఐక్య కార్యాచరణ కన్వీనర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో మోర్తాడ్ మండల రైతు నాయకుడు వై.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో బాల్కొండ నియోజకవర్గం రైతు నాయకులుతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ రైతు నేతలు పాల్గొన్నారు. 2019 ఎన్నికల్లో పసుపు బోర్డు ఏర్పాటు ధ్యయంగా రైతులను మభ్యపెట్టి బాండ్ పేపర్ రాసిచ్చి నేటికీ పసుపు బోర్డు ఏర్పాటు చెయ్యని ఎంపీకి ఓటు వేయవద్దని నిర్ణయించారు. 2019 ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీఆర్ కూతురిని ఓడించిన ఘనత రైతులేదేనని, ఆ రైతు ఘనత ఇప్పుడు పునరావృతం చేయాలని అన్నారు. కవితను ఓడించడానికి 178మంది పైచిలుకు రైతులు నామినేషన్ వేశారని, దొంగ హామీలతో అరవిందు రైతులనున మధ్య పెట్టి గెలిచారని అన్నారు. పసుపు కంటే అత్యధికంగా ఆధునికమైందని స్పైస్ బోర్డ్ అని దీనివల్ల అనేక లాభాలు ఉన్నాయని రైతులను మోసం చేస్తూ ప్రస్తుతం పసుపు బోర్డు అంటూ రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో చెయ్యని ప్రకటన ఎన్నికల సమయంలో ఎందుకు చేశారంటూ ప్రశ్నించారు. పసుపు బోర్డు ప్రకటన జరిగి నెలలు గడుస్తున్న దానికి అతిగతి లేదని అన్నారు. రైతు నేతలు పతి గ్రామంలో 50 నుండి 100కు పైగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయించి రైతు ఐక్య మత్యాన్ని చూపించాలని రైతు నాయకుడు అన్వేష్ రెడ్డి అన్నారు. రైతు నాయకులు ప్రభాకర్, రైతు ఐక్య కార్యచరణ నాయకులు మంతిని గంగారం, బి దేవారం, లింగారెడ్డి ,మహేందర్ రెడ్డి ,వై శ్రీనివాస్ ,మల్లారెడ్డి, దేవా రెడ్డి, మైపాల్ తోబాటు రైతులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేయాలి

- బషీరాబాద్‌లో జిల్లా మున్నూరు కాపు ప్రతినిధుల ప్రచారం


కమ్మర్‌పల్లి: ప్రచారం చేస్తున్న మున్నూరు కాపులు



బాల్కొండ: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మున్నూరుకాపు ముద్దుబిడ్డ బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి ఆయన గెలుపునకు మున్నూరు కాపులంతా బాసటగా నిలబడాలని జిల్లా మున్నూరు కాపు ప్రతినిధులు కోరారు. శుక్రవారం మండలంలోని బషీరాబాద్‌లో నిజామాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం జిల్లా మున్నూరు కాపు ప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మున్నూరు కాపు సంఘ ప్రతినిధులతో సమావేశమయ్యారు. అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో ముందుండే బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మున్నూరు కాపులపై ఉందని జిల్లా ప్రతినిధులు పేర్కొన్నారు. గ్రామాల్లో మున్నూరు కాపు సంఘ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహించి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా మున్నూరు కాపు ప్రతినిధులు అవారీ రమేష్, లక్ష్మీ నరసయ్య, ఆకుల రాజారెడ్డి, లింబాద్రి, సత్య గంగన్న, స్థానిక మాజీ సర్పంచ్ సక్కారం అశోక్, సక్కారం నారాయణ, నెల్ల రమేష్, తోట అప్పయ్య ఏ.నారాయణ, ఆకుల మోహన్, గ్రామ కుల పెద్ద మనుషులు, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని అమ్రాబాద్ తదితర గ్రామాలలో జడ్పిటిసి కమల నరేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు కావాలంటే బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించుకోవాలని అటువంటి నాయకుడు పార్లమెంట్లో ఉంటే మన జిల్లాకు నిధులతో పాటు రైల్వే లైన్ ఏర్పాటు కూడా సాధ్యమవుతుందని తెలిపారు. రూరల్ నియోజకవర్గం బిడ్డ పార్లమెంట్‌కు పంపాలంటే అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, కుల రాజకీయాలు చేసే మత రాజకీయాలు చేసే పార్టీలకు ఓటు వేయకుండా ప్రజల కోసం పాటుపడి నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించే వ్యక్తి మన గోవన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత మన అందరి పైన ఉండాలని ఆయన తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కూడా టిఆర్ఎస్ ఎంపీలు అత్యధికంగా గెలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో న్యాయకల్ శ్రీనివాసరావు, ఉమాపతిరావు, మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి, కంజర్ భూమయ్య, మోచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలం కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మహిళ ప్రతినిధులు నిజామాబాద్ లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను, వంద రోజుల్లో అమలు చేస్తామని మహిళలకు ఇచ్చిన హామీలను ఐదు నెలలు గడుస్తున్నా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య, దాటవేత ధోరణిని మహిళా ఓటర్లకు వివరిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడే బాజిరెడ్డి గోవర్ధన్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు కూడా గ్రామంలో బూత్‌ల వారిగా టీంలను ఏర్పాటు చేసుకొని ప్రచారాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేయకుండా సమయం పొడిగిస్తూ దాటవేస్తున్న తీరును ప్రజలకు వివరించారు. ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం కొట్లాడే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని ఓటర్లకు విన్నవించారు.

బాల్కొండ: మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు చాట్లపల్లి గోవర్ధన్ గౌడ్, యమగంటి లింగా గౌడ్, దాసరి వెంకటేష్, అనిల్, ప్రకాష్, లింగన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో గంగపుత్ర సంఘం సభ్యుల చేరిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
కమ్మర్‌పల్లి మండలకేంద్రానికి చెందిన గంగపుత్ర సంఘ సభ్యులు శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు గౌరవం దక్కుతాయన్నారు. కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్నూర్ ప్రదీప్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తడపాకల్ విద్యార్థికి బహుమతి

- రాష్ట్రస్థాయి కవితా పోటీల్లో



నవతెలంగాణ-ఏర్గట్ల
వసుంధర విజ్ఞానమండలి చైతన్య వేదిక హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాఠశాల విద్యార్థులకు నిర్వహించే కర్క ముత్తారెడ్డి స్మారక కవితా పోటీల్లో తడపాకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 తరగతి చదవుచున్న మహమ్మద్ రింషాకు మొదటి బహుమతి వచ్చిందని తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా రింషాను ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజా వ్యతిరేక మతోన్మాద బిజేపీని ఓడించండి

పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలి


నిజామాబాద్ సిటీ : కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న నాయకులు


డిచ్‌పల్లి మండలంలో..

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/సిరికొండ/డిచ్‌పల్లి
పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని నగరంలో సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జోరుగా ప్రచారం చేశారు. సిపిఐ(ఎం- ఎల్) న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో ఇండియా కూటమి అభ్యర్థులకు గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరల కాలంలో నిత్యావసర ధరలు పెంచడంతో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని, లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు రుణమాఫీ చేశారని, మందిర్ మసీదు పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని, రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే ప్రభుత్వ సెక్టార్ సంస్థలు మొత్తం ప్రైవేట్ పరం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ అయితే రిజర్వేషన్లు వర్తించవని భవిష్యత్తులో సామాన్యులకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదని, కావున పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూడా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ న్యూడెమోక్రసీ నాయకులు జెల్ల మురళి, గోంట్యాల రమేష్, తంకడి భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.


సిరికొండ : ప్రచారం చేస్తున్న నాయకులు

సిరికొండ: ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్టు బిజెపి మోడీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈసందర్భంగా దాసు, సూర్యశివాజీ మాట్లాడుతూ అన్నదాత రైతన్న ఆదాయం రెట్టింపు చేస్తానని నమ్మించి, రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి, 750మంది రైతులను బలి తీసుకున్నందుకు బిజెపికి ఓటు వేయాలా..? అని వారు ప్రశ్నించారు. జన్‌ధన్ ఖాతాలో 15 లక్షల జమ చేయలేదని,ప్రతి సంవత్సరం రెండు కోట్ల కొలువులు ఇవ్వలేదని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికులకు మరణ శాసనం విధించారని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేసి రిజర్వేషన్లను ఎత్తివేసే ఆలోచన చేస్తున్నందుకా? ప్రజా సంపదను అంబానీ ఆదానీలకు దోచి పెడుతున్నందుకా? బిజెపి, మోడీని భిన్నించి ప్రశ్నించే గొంతులను నిర్బంధిస్తున్నందుకా? బిజెపికి ఓటేయాలా? అని నరేంద్ర మోడీనీ ప్రశ్నించారు. ప్రచారంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజాసంఘాల నాయకులు నిమ్మల భూమేష్, గులాము హుస్సేన్, మలికి సంజీవ్, గంగాధర్, వి.పద్మ, వెంకటి, కృష్ణ, నిమ్మ రాజు చిన్న గంగారం, రామ్ జి, నర్సాగౌడ్, శివరాజు, రాములు, ప్రిన్స్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: కార్మికులు సాధించుకున్న హక్కులను కలరాస్తూ,4 కోడ్ లను తీసుకొచ్చిన బిజెపి పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసి డిచ్ పల్లి మండల కార్యదర్శి జెపి గంగాధర్ ప్రజలను కోరారు. మండలం లోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో ఉపాధి పనుల వద్ద మాట్లాడారు. వేతన చట్టం ప్రకారం కూలి లభించడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి ని చిత్తు చిత్తుగా ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థి జీవన్ రెడ్డి కి ఓట్లేసి గెలిపించాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలొ న్యూడేమోక్రసి జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు దేవస్వామి,పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు వాసరి సాయినాథ్, పిఓడబ్ల్యు నాయకురాలు మొద్దు సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిక


బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజాంసాగర్
మండల కేంద్రంలోని హాసనుపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సంగమేశ్వర్‌గౌడ్ అతని అనుచరులతో కలిసి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి మాజీ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దఫేదర్ రాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరు గ్యారెంటీల ఊసే లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు సదుల సత్యనారాయణ, గంగారెడ్డి, రాములు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం


బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-మద్నూర్
ఎన్నికల ప్రచార సమయం రెండు రోజులు గడువు మాత్రమే ఉండటం అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు ఇంటింటా ప్రచారాలను ముమ్మరం చేశారు. తామంటే తామే గెలుస్తామంటూ మూడు పార్టీల నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మూడు పార్టీల నాయకులు ఉదయం, సాయంత్రం రెండుసార్లు చక్కర్లు కొడుతూ ప్రజలకు అభ్యర్థులు గెలుపుపై అవగాహన కల్పిస్తున్నారు. ముమ్మరంగా కొనసాగుతున్న ప్రచారాలను బట్టి చూస్తుంటే ఏ పార్టీ గెలుస్తుందో ఏ పార్టీ ఓడిపోతుందో పోలింగ్ పూర్తయి.. ఫలితాలు వచ్చేసరికి వేచి చూడాల్సిందే.

లైంగిక దాడి.. ఆపై హత్య

ట్రైయినీ ఐపీఎస్ చొరవతో మహిళ మిస్సింగ్ కేసును ఛేధించిన పోలీసులు


వివరాలు వెల్లడిస్తున్న ట్రెయినీ ఐపీఎస్

- కాల్ డేటా ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి
ఓ వివాహిత లైంగికదాడికి గురై.. ఆపై హత్యకు గురైంది. ఏండ్ల నాటి కేసును ట్రెయినీ ఐపీఎస్ చొరవతో పోలీసులు కేసును ఛేదించారు. భిక్కనూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2022 సెప్టెంబర్ 16న మిస్సింగ్ కేసు నమోదు కాగా ఆ కేసును సంవత్సరాల తర్వాత పోలీసులు ట్రెయినీ ఐపీఎస్ కాజోల్ సింగ్ చొరవతో కాల్ డేటా ఆధారంగా నిందితుడిని పట్టుకుని విచారించగా అసలు విషయం తెలిసిందని ట్రెయినీ ఐపీఎస్ కాజోల్ సింగ్ తెలిపారు. శుక్రవారం కామారెడ్డి డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. 2022 సెప్టెంబర్ 16న తన భార్య సంధ్య కనిపించడం లేదని భిక్కనూర్ పోలీస్‌స్టేషన్లో సంధ్య భర్త ఫిర్యాదు చేయగా.. భిక్కనూర్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 243/2022గా కేసు నమోదు చేసుకొన్న పోలీసులు విచారణ ప్రారంభించారు. కాల్ డేటా ఆధారంగా ఆమెతో ఫోన్ స్విచ్ ఆఫ్ సమయానికి చివరిగా మాట్లాడిన వ్యక్తి దోమకొండ మండలం చింతమన్‌పల్లి గ్రామానికి చెందిన జంగంపల్లి మహేష్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారించారు. తనకు సంధ్య బాన్సువాడలో, ఎల్లారెడ్డిలో కనిపించిందని ఆమెకు మేస్త్రీతో సంబంధం ఉందని చెప్పడంతో పోలీసులు నమ్మి అతడిని వదిలేశారు. ఆ కేసును తాత్కాలికంగా మూసివేశారు. కామారెడ్డి జిల్లాకు ట్రెయినీ ఐపీఎస్‌గా వచ్చి పాత కేసులను చూడగా ఈ కేసుపై అనుమానం కలిగిందని, తిరిగి దీనిని విచారించాలని పోలీసులను ఆదేశించగా.. అప్పటి అనుమానితుడైన జంగంపల్లి మహేష్‌ను పిలిపించి విచారించారు. సంధ్యను తానే హత్య చేశానని ఒప్పుకున్నాడు. మహేష్‌కు మూడు సంవత్సరాల క్రితం సంధ్యతో పరిచయం ఏర్పడింది. దాంతో అప్పటి నుంచి ఆమెతో అక్రమ సంబంధం కొనసాగించాడు. గతంలో ప్రతిరోజు సంధ్య కామారెడ్డిలో అడ్డమీద కూలీకి వెళ్లేది. ఆ తర్వాత మహేష్‌ను దూరం పెట్టడంతో ఆమె మీద ద్వేషం పెంచుకున్న మహేష్ ఎలాగైనా సంధ్యను అంతమొందించాలనుకున్నాడు. అందులో భాగంగా 2022 సెప్టెంబర్ 14న ఎప్పటిలాగే ఆమె కూలీకి వెళ్తున్న సమయంలో ఫోన్ చేసి తన వద్దకు పిలిపించుకున్నాడు. క్యాసంపల్లి శివారులోని వైకుంఠధామం పక్కనగల నిర్మానుష్యమైన ఎత్తు ప్రదేశానికి తీసుకువెళ్లాడు. అక్కడ ఆమెకు మద్యం తాగించి లైంగికదాడి చేశాడు. అనంతరం బండరాయితో తలపై బాది హత్య చేశాడు. ఆమె వద్ద గల రూ.50వేల నగదు, మెడలో బంగారం, పుస్తెలతాడు, చెవి కమ్మలు, మృతురాలు చిన్న ఫోను తీసుకుని అక్కడి నుంచి వెళ్లేటప్పుడు మృతురాలి మొబైల్ ఫోన్‌ను పడేశాడు. ఆమె వద్ద నుంచి దొంగిలించిన బంగారు పుస్తెలతాడు, చెవికమ్మలను ఇంటికి తీసుకువెళ్లి ఇంట్లో ఎవరికీ తెలియకుండా దాచాడు. అనంతరం నిందితుడు విదేశాలకు పారిపోయాడు. తిరిగి నిందితుడు ఆరు నెలల క్రితం స్వగ్రామానికి రాగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకొని కేసును విచారించారు. నిందితుడు మహేష్ సంధ్యను హత్య చేసిన స్థలాన్ని చూపించగా అక్కడ అతను చెప్పిన విధంగా మృతురాలి బంగారపు రంగు కలరు చేతి వాచ్, రెండు స్టీల్ టిఫిన్ డబ్బులు, ప్లాస్టిక్ బుట్ట ఇతర ఆధారాలు చూపించాడు. వాటిని మృతురాలి భర్త గుర్తించాడు. నిందితుడిని సరైన ఆధారాలతో అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపారు. ఈ కేసును జిల్లా ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి సబ్ డివిజనల్ అధికారి నాగేశ్వరరావు ఈ హత్య కేసు దర్యాప్తును పర్యవేక్షించారు. ఈ దర్యాప్తునకు సదాశివనగర్ ఎస్సై సంతోష్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సదాశివనగర్ ఎస్ఐ రాజు, భిక్కనూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంపత్ దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కానిస్టేబుల్ జి.నరేష్, సంతోష్, వెంకట్, రాములు, స్వామి, రేణుక, రాకేశ్‌తో పాటు సదాశివ్‌నగర్ కానిస్టేబుల్ రవి సైతం కేసును ఛేధించడంలో కృషి చేశారని ఆమె తెలిపారు.

మానవ హక్కుల సంఘం జాతీయ న్యాయ విభాగ అధ్యక్షులుగా కామారెడ్డి వాసి


ఎంఏ సలీంకు సన్మానం

నవతెలంగాణ-కామారెడ్డి
మానవ హక్కుల సంఘం జాతీయ న్యాయ విభాగ అధ్యక్షులుగా కామారెడ్డి వాసి న్యాయవాది సలీం ఎన్నికైనట్లు మానవ హక్కుల సంఘం, హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సోనుసింగ్ భారత్ తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మానవ హక్కుల సంఘం (హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) వారి వార్షిక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి వాసి అయిన న్యాయవాది ఎంఏ సలీంను జాతీయస్థాయి న్యాయవిభాగ అధ్యక్షులుగా నియమించినట్టు మానవ హక్కుల సంఘం, హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సోనుసింగ్ భారత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నట్టు తెలిపారు. విశిష్ట అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మహమ్మద్ సాహిల్ ఖాన్ సలీంను అభినందించారు.

కాంగ్రెస్‌లోకి చేరిక

నవతెలంగాణ-నిజాంసాగర్
మండల కేంద్రంలోని సుల్తాన్‌నగర్ గ్రామానికి చెందిన బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని మాట ఇచ్చినట్టుగానే ఆరు గ్యారెంటీలను అమలు చేశామని రుణమాఫీ ఆగస్టు 15 లోపు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, మాజీ జెడ్పిటిసి చీకోటి ప్రదీప్, బ్రహ్మం, కురుమ సాయిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు


బసవేశ్వర చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో సంతోష్, శివాజీ అప్ప, హనుమంతు అప్ప, లింగాయత్ సమాజ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణంలో మట్కా

నవతెలంగాణ-ఎడపల్లి
మండలంలోని జానకంపేట్ గ్రామ సమీపంలో గల సాయిదుర్గ మద్యం దుకాణంలోని పర్మిట్, డైనింగ్ హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం కొందరు మట్కారాయుళ్లు మట్కా ఆడారు. అయినా మద్యం నిర్వాహకులు మాత్రం పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి మట్కా ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక


కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్
మండలంలోని పోతాయిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణతో పాటు ఆయా గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోతాయిపల్లి గ్రామ బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని బోనాల్, రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బిజెపి, ఎక్కపల్లి గ్రామ బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు పార్టీకి రాజీనామా చేసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివద్ధి వైపు అందరూ ఆకర్షితులై స్వచ్ఛంధంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను ఓటువేసి గెలిపించాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని వివరించారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్, జడ్పీటీసీ ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు వంజరి ఎల్లమ్మయ్య, దురిశెట్టి అశోక్, సంద బాలయ్య, పర్వయ్య, డాక్టర్ రాజు, రఫీకొద్దీన్, ఫతియొద్దీన్, ప్రసాద్‌గౌడ్, రవి, రాజు, నరేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని గొడుగు మర్రితాండ గ్రామపంచాయతీ పరిధిలో గాలివాన బీభత్సవానికి ఇల్లు పైకప్పు పూర్తిగా కూలిపోయి రోడ్డున పడ్డ కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శి కమ్మరి సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. పేదలకు అండగా ఉంటానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదలకు అండగా ఉండి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐడబ్ల్యూటియు కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డ రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సీతారాం నాయక్, చాట్ల లింగం తదితరులున్నారు.

2.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్


రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి జిల్లాలో 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2.25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని గంజి మార్కెట్ యార్డులో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. గురువారం అకాల వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన చేసిన విషయం తెలుసునని తెలిపారు. రైతులను శుక్రవారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ కలిసి చర్చించారు. అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. గత ఏడాది మే 10వ తేదీ నాటికి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 39,142 మంది రైతుల నుంచి 2.25 మెట్రిక్ టన్నులు, రూ.496 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.395 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్‌మిల్లులకు పంపి తక్షణమే అన్‌లోడ్ చేయాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డులో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అకాల వర్షాలున్నందున అధికారులు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నిత్యానందం, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు కిష్టయ్య అధికారులు పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ ఉంటేనే ప్రజలకు న్యాయం


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్
గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా బడుగు బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదని.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంటేనే న్యాయం చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణంరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రెంజల్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని బందల్లా, మాచాపురం, గంగమ్మతల్లి రోడ్డు ఎక్కడ వేసిన గొంగళ అక్కడే అన్న చందంగా మారిందని అన్నారు. రైతులు నిరాహార దీక్షలు చేపట్టినా పనులు ముందుకు సాగలేదని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టామని, త్వరలోనే రైతుల బాధలు తీరే అవకాశం ఉందని వారన్నారు. వర్షాకాలం తర్వాత గంగమ్మ తల్లి రోడ్డు పనులు కూడా ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల గదుల నిర్మాణాలు చేపట్టి ఇవ్వనున్నట్లు మభ్యపెట్టారు తప్ప ఇంతవరకు ఏ ఒక్కరికీ ఇండ్లు స్వాధీనం చేయలేకపోయారని వారు పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి కుటుంబానికి రూ.5లక్షలు, ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఆరులక్షల చొప్పున ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈనెల 13న జరిగే నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ జీవన్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబాగౌడ్, జావిద్, ధనుంజయ్, జి.సాయిరెడ్డి, ఎమ్మెస్ రమేష్‌కుమార్, ఇందిరారెడ్డి, కొండలవాడి శేఖర్, హైమత్ చౌదరి, కురుమే శ్రీనివాస్, సాయగౌడ్, సగ్గు వెంకటి, అశోక్, వేణు, గైని సాయిలు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలి

- జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్‌బాబు


సిబ్బందికి సూచనలు చేస్తున్న మల్లికార్జున్‌బాబు

నవతెలంగాణ-కామారెడ్డి
కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని తాత్సర్యం చేయకుండా వెంటనే లారీల నుంచి అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్‌బాబు రైస్‌మిల్లర్ల యజమానులను ఆదేశించారు. శుక్రవారం రాజంపేట్, సదాశివనగర్ మండలంలోని పలు రైస్‌మిల్లులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిప్యూటీ తహసీల్దార్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు రైస్‌మిల్లులలో లారీలు వేచి ఉండడాన్ని గమనించి త్వరగా అన్‌లోడ్ చేసుకుని కేంద్రాలకు తిప్పి పంపాలని అన్నారు. అక్కడ ధాన్యం తూకం వేసి తరలించడానికి లారీల కోసం వేసి చూస్తున్నారని మిల్లర్లను ఆదేశించగా.. గత రెండు రోజులుగా వర్షాలు కురిసినందున అన్‌లోడింగ్ మందగించిందని, త్వరగా ధాన్యం దించుకొని ట్రక్‌షీట్ జారీచేస్తామని హామీనిచ్చారు. మరో రెండు రోజులు తేలికపాటి వర్షాలు పడే అవకాశమున్నందున మిల్లర్లు హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని వడ్లు దించుకోవడంతో పాటు ధాన్యం నిల్వలకు అవసరమైన స్థలాన్ని సర్దుబాటు చేసుకొని తడవకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్ఓ సూచించారు. రాజంపేట్ మండలంలో సీతారామ బాయిల్డ్ రైస్‌మిల్, శంకధార బాయిల్డ్ రైస్‌మిల్, సదాశివనగర్ మండలం భూంపల్లిలోని శ్రీలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులతో పాటు రాజంపేట్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తగు సూచనలు సలహాలను అందజేశారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం


రెంజల్: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్/రెంజల్
బోధన్ మండలంలోని పెగాడపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలో ఎంపీ అభ్యర్థిగా విజయం సాధిస్తే జిల్లాలోని సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని, కావున బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్, కురుమ సంఘం మండలాధ్యక్షులు మేడి రవి, సుదర్శన్‌రెడ్డి, రాజు, కమలాకర్, రామయ్య, మేత్రి పోశెట్టి, భూమరెడ్డి, నారాయణచారి, గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.
రెంజల్ : మండలంలోని సాటాపూర్, నీలా, కందకుర్తి, బోర్గం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు ఉపాధి హామీ కూలీలను కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా అనేక సంక్షేమ ఫలాలను అందించిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని వారు స్పష్టం చేశారు. సాటాపూర్‌లో తాజా మాజీ సర్పంచ్ విఠార్ పాషా, సాయిలు, నీలా గ్రామంలో రాఘవేందర్, భాస్కర్, కందకుర్తి మోసిన్ బేగ్, గౌస్, బోర్గం గ్రామంలో ఫెరోజ్‌బేగ్, పార్థరాజు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకుందాం


ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు

నవతెలంగాణ-రామారెడ్డి
ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని 100శాతం పోలింగ్ జరిగే విధంగా కృషి చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో భైరవ గ్రామ మహిళా సంఘం సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని తెలిపారు. పవిత్రమైనదని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఓటు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పవిత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రసన్నకుమార్, సిబ్బంది ప్రవీణ్‌రెడ్డి, శివాజీరావు, సీసీ ప్రతాప్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వరుని జయంతి


బసవేశ్వరుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్
మహాత్మ బసవేశ్వర మహారాజ్ జయంతి వేడుకలను శుక్రవారం సాలూర మండల కేంద్రంలో లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగయ్య సమాజ్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లింగాయత్ సమాజ్ నాయకులు మాట్లాడుతూ బసవేశ్వరుని ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. అనంతరం విగ్రహం ఎదుట కాషాయ జెండాను వీరశైవ లింగాయత్ సమాజ్ గ్రామ అధ్యక్షుడు శివపూజ శంకర్ ఆవిష్కరించారు. బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికుడని సమాజ్ ప్రతినిధులు అన్నారు. కార్యక్రమంలో సమాజ్ ప్రతినిధులు గంటే వీరేశ్, బండే శివరాజ్, కాసిరెడ్డి హన్మంత్ రావు, భయ్యాన్ సురేష్, శివప్ప పటేల్, రాజు పటేల్, సొసైటీ సీఈవో బసవంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ ప్రచారం


ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నిజాంసాగర్
మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు గడపగడపకూ ప్రచారం చేసినట్టు యువజన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మల్లయ్యగారి ఆకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తోటరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న నాయకుడు

నవతెలంగాణ-పోతంగల్
మండలంలోని తిరు మలాపూర్ రోడ్డు మీద బైక్‌తో వెళ్తున్న వ్యక్తికి యాక్సిడెంట్ కావడంతో, గాయాలైన వ్యక్తిని బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగు రవీందర్‌రెడ్డి మానవత్వంతో అంబులెన్స్‌కు ఫోన్ చేసి హాస్పిటల్‌కు తరలించారు.

విద్య ప్రవీణ్ పవార్‌కు ఎడ్యుకేషనల్ లీడర్ అవార్డు

నవతెలంగాణ-ఆర్మూర్

హైదరాబాద్ , బంజారా హిల్స్ రాడిసన్ బ్లూ ప్లాజా హాల్‌లో టైం టు గ్రో మీడియా వారు 20 వ ఎడ్యుకేషనల్ సమ్మిట్ (విద్య సదస్సు) శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని విద్య హై స్కూల్ అధినేత విద్య ప్రవీణ్ పవార్‌కి విద్యా రంగం లో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు ఎడ్యుకేషనల్ లీడర్ అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో టైం టు గ్రో మీడియా వ్యవస్థాపకులు మన్మీత్ ఖురణ, తెలంగాణ ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి శ్రీ అజయ్ మిశ్రా, సిల్వర్ ఓక్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సీతా మూర్తి, తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పాఠశాలల డైరెక్టర్లు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న విద్య ప్రవీణ్‌పవార్

క్రీడలతో మనోవికాసం, ఆరోగ్యం

నవతెలంగాణ-ఆర్మూర్



మండలంలోని మగ్గిడి పాఠశాలలో జరుగుతున్న వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా నూతన కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్, జాయింట్ సెక్రెటరీ రాజ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ క్రీడలు వ్యక్తికి మనోవికాసంతో పాటు ఆరోగ్యాన్ని పెంచుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు సమయం తీసుకొని క్రీడలు ఆడాలని గంగాధర్ తెలిపారు. జాతీయస్థాయి క్రీడాకారిని అమూల్య ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసిలో 426 సాధించినందుకు సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మధు తదితరులు పాల్గొన్నారు

ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం : డిఇఈఓ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి టి.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న నోటిఫికేషన్ విడుదల అయిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లను ప్రారంభించాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరగోరు విద్యార్థులు పదవ తరగతి పాసైన ఇంటర్నెట్ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్ ద్వారా అడ్మిషన్ చేసుకోబడుతుందని తెలిపారు. పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వడంతో పాటు ప్రతి విద్యార్థికి ఉపకార వేతనము(స్కాలర్షిప్) తో పాటు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఎక్విప్మెంట్లతో ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం తో పాటు కొన్ని కళాశాలలో ఉర్దూ మీడియం, ఒకేషనల్ వృత్తి విద్య కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచినీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయని, ప్రత్యేకంగా బాలికల కళాశాలలో అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత అడ్మిషన్లను మే 31 వరకు పొందవచ్చని, వెంటనే తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలో కూడా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎంపీగా గెలిపించాలని

- ముమ్మర ప్రచారం



బాల్కొండ : మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌ఖుమార్

నవతెలంగాణ-బాల్కొండ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. ఈ ప్రచారంలో బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ బాల్కొండ బూత్ ఇన్చార్జి గుండేటి పెద్దల మోహన్ రెడ్డి, కట్టెల శీను గౌడ్, తౌటు గంగాధర్, సంతోష్ గౌడ్, యూనుస్, అన్వర్, కుందరం శ్రీనివాస్, ఆరెపల్లి గంగాధర్, మెడికల్ సత్యం, పద్మారావు, బండి మల్లేష్, పిట్ల దయాకర్, విక్కీ, గోపు ఉషాన్న, మహేష్, ఇంతియాజ్, సతీష్, వినేష్, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని, ఆపార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శుక్రవారం సీతాయిపేట్, గోవింద్ పల్లి, తదితర గ్రామాల్లోని ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోటకు నాయకులు వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ గనుక కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్న దృశ్య ఎంపీగా జీవన్ రెడ్డి గెలుపొందితే మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు చెలిమేల నర్సయ్య రాకేష్, సుభాష్, ఆర్మూర్ రంజిత్ రెడ్డి. మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమేల శ్రీనివాస్, లోక్కిడి రాములు, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి, బైరాపూర్, సిర్పూర్ తాండ గ్రామపంచాయతీలోని ఎంపీ అభ్యర్థి టీ. జీవన్ రెడ్డి గెలుపు కోసం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సామాజిక, ఆర్థిక కుల గణన చేయడం, ఎస్సీ,ఎస్టీ ఓబీసీల రిజర్వేషన్ల కల్పనపై 50శాతం సీలింగ్ తొలగింపు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం స్పెషల్ బడ్జెట్ కేటాయిస్తుందని తెలిపాదరు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను షెడ్యూల్డ్ ఏరియాలో గుర్తింపు కల్పిస్తుందని, కిసాన్ న్యాయ్‌లో భాగంగా రైతులకు స్వామినాథన్ ఫార్ములా ప్రకారం పంటలకు గిట్టుబాటు ధర చట్టబద్ధత కల్పిస్తుందని, రుణమాఫీ కోసం కమిషన్ ఏర్పాటు చేయడం పంట నష్టపోయిన 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు గ్యారెంటీ కల్పిందని తెలిపారు. రైతులు లబ్ధి పొందేలా ఎగుమతి దిగుమతి విధానం కల్పించి, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ మినహాయింపు కల్పిస్తుందని అవగాహన కల్పించారు. ప్రస్తుత ఎంపీకి సొంత పార్టీ నాయకులే వ్యతిరేకిస్తున్నారని, గర్వం ఉన్న వ్యక్తి ఎంపీగా పనికిరాని వాళ్ళు సొంత కార్యకర్తలు అంటున్నారని, న్యాయవాది సౌమ్యుడు జీవన్ రెడ్డి లాంటి వ్యక్తి మన జిల్లాకు ఎంపీ అయితే నిధుల వరదతో పాటు సామాజిక న్యాయం కూడా జరుగుతుందని తెలిపారు. మరియు మన జిల్లాకు అత్యాధునిక ఆసుపత్రి అయిన ఎయిమ్స్ ని కూడా జిల్లాలో ఏర్పాటు అయ్యే విధంగా చూస్తాడని జిల్లాను కూడా స్మార్ట్ సిటీగా ఎంపిక చేసే విధంగా కృషి చేస్తాడని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి మోహన్ కేతవత్, కంతి సుమన్, శ్రీనివాస్ రెడ్డి, వసంతరావు, సాయిరాం, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీలకు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని పల్లికొండ, ముచ్కుర్ గ్రామాలలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొనడానికి వెళ్తుండగా మార్గ మధ్యలో భీంగల్ వద్ద మాజి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వాహనాన్ని ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు.

ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించండి

- కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏ బి శ్రీనివాస్

నవతెలంగాణ-ఆర్మూర్

ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని పిసిసి అధికార ప్రతినిధి ఏబి శ్రీనివాస్ అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకుంటే ఆర్మూర్‌ను అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తే భారీగా నిధులు మంజూరుకు ముఖ్యమంత్రిని అడిగే హక్కు ఉంటుందని అన్నారు. ఇటీవల సభలో రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ భవనానికి 16 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో అమలు అవుతున్నాయని, కేంద్రంలో కూడా ఇస్తున్న ఐదు న్యాయ్‌లు అమలు చేస్తామని అన్నారు. బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తుంది అని దాని కుట్రలు తిప్పికొట్టాలి అంటే కాంగ్రెస్ పార్టీని బల పరచాలి అని అన్నారు. జీవన్ రెడ్డి నిరంతరం ప్రజల కోసం పాటు పడే వ్యక్తి అని, ఆయన్ను గెలిపిస్తే వారి అనుభవంతొ అభివృద్ధి చేస్తాడని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దూదిగాం ప్రమోద్, అజ్జు, జిమ్మి రవి, పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ ఫయీమ్, బట్టు శంకర్, మీసాల రవి, కౌన్సిలర్ ఫయాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాషా, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, అరుణ్, నందు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏబి శ్రీనివాస్

ముప్కాల్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డికి మద్దతుగా కొత్తపల్లి గ్రామంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. చేతి గుర్తుకు ఓటు వేసి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యంరెడ్డి, డిసిసి డెలిగేట్ కార్యదర్శి జైడి చంద రవి, బద్దం సాగర్ రెడ్డి, మహిపాల్, నర్సారెడ్డి, లక్ష్మణ్, సురేష్ గౌడ్, చిన్నారెడ్డి, జక్క రాజేశ్వర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

సిరికొండ: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కస్టమ్స్ రిటైర్డ్ ఆఫీసర్ జరుపల గోవింద్ నాయక్ అన్నారు. సిరికొండ మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా జరుపుల గోవింద్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తును ప్రముఖ వ్యాపారవేత్తలకు తాకట్టు పెట్టే బిజెపిని ఓడించాలని అన్నారు. దేశ భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ గురించి వివరించారు. అలాగే రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన యువ న్యాయ్, నారి న్యాయ్, రైతు న్యాయ్, శ్రామిక న్యాయ్, సామాజిక న్యాయ్ గురించి వివరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జెడ్పిటిసి మాన్సింగ్, మైనార్టీ మండల అధ్యక్షులు ఆసిఫ్ లింగారెడ్డి, భాస్కర్ రెడ్డి, శోభన్, గౌస్ బాషా, ముషీర్, చందర్ నాయక్, దేగం చిన్న సాయిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోపాల్ : మండలంలోని అమ్రాబాద్ కంజర్ తదితర గ్రామాలలో మాజీ మండల అధ్యక్షుడు బున్నే రవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతులు, పేదలు బావుండాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం గాంధీ కుటుంబమని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలంటే ఎంపీ అభ్యర్థి టీజీవన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన తెలిపారు ఆయనతోపాటు రవి తదితర నాయకులు పాల్గొన్నారు.



సిరికొండ :మాట్లాడుతున్న గోవింద్‌నాయక్

నరేంద్రమోదీ రైతు వ్యతిరేకి

- బీజేపీని చిత్తుగా ఓడించాలి
- రైతు ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వి. ప్రభాకర్

నవతెలంగాణ-ముప్కాల్

నరేంద్రమోదీ రైతు వ్యతిరేకి అని, బీజేపీని చిత్తుగా ఓడించాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వి. ప్రభాకర్, దేవరాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 'రైతు ఐక్య కార్యాచరణ కమిటీ' ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ముద్రించిన కరపత్రాలను పంచుతూ 2019 పార్లమెంటు ఎన్నికల్లో రైతులకు రాతపూర్వక హామీ ఇచ్చిన పసుపు బోర్డు, పసుపు మద్దతు ధర రూ.15,000 ప్రకటించి ఎంఎస్పి జాబితాలో చేర్చే అంశంలో ఎంపీ అర్వింద్ విఫలం చెందాడని వి.ప్రభాకర్ అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వ్యాపారులకు ధారాదత్తం చేయొద్దని, ఢిల్లీ కేంద్రంగా 500 రైతు సంఘాలతో ఐక్య ఉద్యమం సాగుతుంటే ఆ ఉద్యమాన్ని విరివింప చేయడానికి మోడీ దేశ రైతులకు క్షమాపణ చెప్పి రాతపూర్వకంగా హామీ ఇచ్చి ద్రోహం చేశాడని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ఓటమి ఖాయమని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అరవింద్‌ను చిత్తుగా ఓడించాలని రైతులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు బొల్లం దేవారం, మంథని గంగారం, లింగారెడ్డి, మహేందర్ రెడ్డి, సవెల్ గంగాధర్ నరేందర్ మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొమ్ముల శ్రీనివాస్ రెడ్డి, ముత్తేన్న, సంజీవ్, చిన్నయ్య గంగన్న, రాజారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

జెడ్పి సమావేశం వాయిదా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికల నియమ నిబంధన ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు ఎవరు హాజరుకారని తెలిసినప్పటికీ జడ్పీ సర్వసభ్య సమావేశం వారి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేశారు. ఎంపీపీ, జడ్పీటీసీలు ఎవరు కూడా హాజరు కాకపోవడంతో జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా కోరంకు సరిపడా సంఖ్యలో సభ్యులు హాజరు కాకపోవడంతో గంట పాటు వేచి చూశారు. నిర్ణీత సమయం గడిచినప్పటికీ కోరం లేకపోవడంతో జెడ్పి చైర్మన్ సూచన మేరకు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు సీఈఓ ఉష ప్రకటించారు. తిరిగి ఎప్పుడు సమావేశం నిర్వహించేది తదుపరి తెలియజేస్తామని తెలిపారు.

ఇకపై ప్రభుత్వ ఆసుపత్రి సేవలు హాస్టల్ భవనంలో..

నూతన భవనం పూర్తయ్యే వరకు అక్కడే : డాక్టర్ శివ శంకర్

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సేవలు నేటి నుండి ఎన్టీఆర్ కాలనీ తహసీల్దార్ ఆఫీస్ ముందర బీసీ హాస్టల్ లోకి శుక్రవారం మార్చినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్.శివశంకర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత నలభై సంవత్సరాలుగా మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు సేవలు అందించారన్నారు. తాను కూడా ప్రతి రోజు ఈ ఆసుపత్రిలో ఎంతో మందికి జనరల్ ఓపి, ప్రసూతి, అత్యవసర వైద్య సేవలు అందించామని తెలిపారు. ప్రభుత్వానికి మెప్పించి ముప్పై పడకల ఆసుపత్రి స్థలంలో నూతనంగా వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించుకోవడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. నూతన భవనం పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అది పూర్తి అయ్యేవరకు, ప్రజలకు వైద్య సేవలుకు అంతరాయం కలగకుండా ఎన్టీఆర్ కాలనీ తహసిల్దార్ ఆఫీస్ ముందర బీసీ హాస్టల్లోకి ఆసుపత్రి మార్చినట్లు తెలిపారు. మండల ప్రజలు గమనించి వైద్య సేవలను పొందాలని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్ రెడ్డి, సిబ్బంది మేరీ, నారాయణ,కృష్ణ, రమేష్, మమత, సుజాత, రాజేందర్, కృష్ణ, పద్మ, మురళి, జయ, మీనా, సంతోష్, వాజీద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆస్పత్రి

మతం పేరుతో ఓట్లు అడుగుతున్న బిజెపిని ఓడించండి :సీపీఐ

నవతెలంగాణ-ఆర్మూర్

మతం పేరుతో ఓట్లు అడుగుతున్న బీజేపీని ఓడించాలని, జీవన్ రెడ్డిని గెలిపించాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆరెపల్లి సాయిలు అన్నారు.

ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహా కూటమి అభ్యర్థి టి. జీవన్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించి మోడీకి బీజేపీ అభ్యర్థి అరవింద్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి కీ తిరుగుతూ ప్రచారం నిర్వహించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ బీజేపీ అభ్యర్థి అరవింద్ ఇప్పుడు మరోసారి ప్రజలకు మతం పేరుతో. శ్రీరాముడి పేరుతో ఓట్లు అడుగుతు కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప జిల్లా ప్రజలకు బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో మౌలానా, మాదరి నరేష్, లక్ష్మి నర్సయ్య, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అబ్బ చిరంజీవి తెలిపారు. ఇటీవల పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల కు కళాశాలలో జనరల్ కోర్సులైన ఎంపీసీ, బీపీసీ, సిఇసి, హెచ్ఇసి వృత్తి విద్యా కోర్సులైన ఆఫీస్ అసిస్టెంట్ షిప్, ఫిషరీస్, అకౌంటింగ్ టాక్సేషన్ కోర్సులకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇంగ్లీష్ తెలుగు మీడియం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు . ఇందుకు పదవ తరగతి , ఇంటర్ నెట్ మెమోలు, మూడు ఫోటోలు , ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు

బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి నాయకుడు సంధ్యా నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయనకు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపుకు నిరంతరం కృషి చేయాలని సునీల్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ప్రజల తరపున పోరాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే

- ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ - మెండోర/డిచ్‌పల్లి

ప్రజల తరపున పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై నాలుగు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని తెలిపారు. బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీల వద్ద, గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలుచేస్తామని మాటిచ్చి ఇంతవరకూ అమలుచేయకపోవడం ప్రజలను మోసం చేయడమే అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామంటూ ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో హస్తం పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఆరు గ్యారెంటీలు, పదమూడు హామీలు అమలుచేయకుండా కాంగ్రెస్, పసుపుబోర్డు ఏర్పాటు చేస్తామని బాండ్‌పేపర్ రాసిచ్చి, ఎర్రజొన్నలు, పసుపు, చెరుకుకు మద్దతు ధర కల్పిస్తామని బీజేపీ మోసం చేశాయని అన్నారు. మరోసారి మోసపోకుండా ప్రజలు ఆలోచించాలని సూచించారు. రైతుబంధు నాలుగెకరాల వరకు ఇచ్చేందుకు నాలుగు నెలలు పట్టిందని, ఎన్నికల తతంగం పూర్తయితే అదికూడా నిలిపివేస్తారని , ఈ విషయాన్ని రైతులు గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఒక్క గ్రామానికి రాలేదని , పనులు కూడా చేయించలేదని, ఇటువంటి వారికి ఓట్లు వేసి ఎంపిగా గెలిపిస్తే ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని కోరారు.

దేవుడి పేరుమీద ఓట్లు అడగడం సిగ్గుచేటు..

ఐదేండ్లు ఎంపీగా ఉన్న అర్వింద్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి గ్రామాలకు వస్తున్నాడని ప్రశ్నించారు. దేవుడు, ప్రధాని మోదీ పేర్లతో ఓట్లు అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజల తరపున పోరాడి, ప్రశ్నించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అని పేర్కొన్నారు. ప్రచారం అనంతరం గ్రామంలో ప్రజలతో మమేకమై సరదాగా మాట్లాడుతూ బస్టాండ్ సమీపంలో చాయి తాగుతూ ప్రజల మంచి చెడ్డలు తెలుసుకుంటూ ముచ్చటించారు. బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మండల బిఆర్ఎస్ ప్రెసిడెంట్ నాగంపేట్. శేఖర్ రెడ్డి, ఎంపిపి బురుకల సుకన్య కమలాకర్, ఎంపిటిసి లు, మాజీ గ్రామ సర్పంచ్, జడ్పీటిసి తలారి గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

డిచ్‌పల్లి: అధికారంలోకి రాకముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వం హామీలను విస్మరించిందని,ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని బాజిరెడ్డి జగన్ మోహన్ ప్రజలకు విన్నవించారు. మండలంలోని కమలాపూర్, బీబీపూర్ ,బీబీపూర్ తాండ, ఖిల్లా డిచ్ పల్లి, డిచ్ పల్లి రైల్వే స్టేషన్, ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలోని పలు వీధుల్లో, ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం చేశారు. తిర్మన్ పల్లి గ్రామంలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు బాజిరెడ్డి జగన్ సమక్షంలో చేరారు. ప్రచార కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి లక్ష్మీ నర్సయ్య, సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, పద్మారావు, నడ్పన్న, సుందర్, ఒడ్డం నర్సయ్య కో ఆప్షన్ షేక్ నయీమ్, ఫైజల్ పాషా,మేహమ్మద్ యూసుఫ్, మండల అధ్యక్షులు చిలువేరి గంగదాస్, ఎంపిటిసి చింతల దాస్, మండల ఉపాధ్యక్షులు బిరిష్ శేట్టి, కుమ్మరి శ్రీనివాస్, ఇమ్రాన్,గోపు గోవర్ధన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటువేయాలని కోరుతున్న బాజిరెడ్డి జగన్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాలు పరిశీలన


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కోటగిరి
మండలంలోని ఎత్తోండ తదితర గ్రామాలలో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఏపీవో మారుతి తదితరులు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా చూడాలని కార్యదర్శులకు మార్గదర్శకాలను తెలియజేశారు. సెక్రటరీ ఉమాకాంత్, సిబ్బంది రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శ'లో ఇంటర్మీడియట్ ప్రవేశాలు

నవతెలంగాణ-నిజాంసాగర్
నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ బోధన వందమంది ఇంటర్ విద్యార్థినులకు ఉచిత హాస్టల్ వసతి, ఉచిత పాఠ్యపుస్తకాలు అలాగే ఉచిత యూనిఫాం ఇవ్వబడునని ఆమె పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి మే 31న చివరి తేదీ అని ఆమె తెలిపారు. దరఖాస్తును www.tsmodelschools.com వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.


ప్రజావ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించండి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

- సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి
- కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి
ప్రజావ్యతిరేక మతోన్మాద బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాద కార్పొరేట్ విధానాలతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమి భాగమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు, పార్లమెంటు నియోజక వర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలతో బిజెపి పార్టీ కుమ్మక్కై ప్రయివేటీకరణ చేసిందన్నారు. నేటికీ రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించలేదని, బీజేపీ పాలనలో సుమారు లక్ష 30,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయలేదని కానీ కార్పొరేట్ సంస్థలకు రూ.15 లక్షల కోట్లు బకాయిలు మోడీ ప్రభుత్వం రద్దుచేసిందని అన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. కార్మిక చట్టాలను కుదింపు చేస్తూ కార్మిక హక్కులను హరించివేస్తున్నారని, వీటితోపాటు రాజ్యాంగాన్ని మార్చి అమల్లో ఉన్న రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీ కుట్ర చేస్తుందని వివరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే ప్రజాసంఘాల నాయకులపై, మేధావులపై ఉ.పా. చట్టాలను ఉపయోగించి వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఈడి, సిబిఐ ఈసీ, ఐటీలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను అవినీతిపరులంటూ దాడులు చేసి వారు తమ పార్టీలో చేరిన వెంటనే వారిపై కేసులను బిజెపి పార్టీ ఎత్తివేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, జిల్లా నాయకులు ప్రవీణ్, రాజు, ఈశ్వర్, దేవయ్య, శివప్రసాద్, రాజేందర్, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకుల ఇంటింటి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-బోధన్
మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ(ఎం) నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు సంజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో, పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. రాష్ట్ర ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పి పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో ఉన్న బిజెపికి కూడా బుద్ధి చెప్పాలని కోరారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగస్వామ్యమైన కాంగ్రెస్ పార్టీని వామపక్ష పార్టీలను ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఐఎం బోధన్ ఏరియా కమిటీ సభ్యులు బాలయ్య కుప్రియాల, ఆసరి లింగం, దర్జీ శ్రీనివాస్, లాయర్ గంగారెడ్డి, సాయరెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్
మండలంలోని ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలోని పోల్కంపేట్, లింగంపేట్ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. కరపత్రాలను అందజేశారు. కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందని, కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థి జహీరాబాద్ పార్లమెంట్ గాలి అనిల్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచారంలో మండలాధ్యక్షుడు దివీటి రమేష్, నర్సింలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



ఫోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని కేమ్రాజ్‌కల్లాలీ గ్రామానికి చెందిన బంగారుపల్లి అంజయ్య అనే వ్యక్తి తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. జుక్కల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. మొబైల్ యాప్ ద్వారా ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది ఫోన్‌ను పట్టుకున్నారు. పట్టుకున్న ఫోన్‌ను బాధితునికి శుక్రవారం అందజేశారు.

జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం


నాగిరెడ్డిపేట్ : ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్/సదాశివనగర్
మండల కేంద్రంతో పాటు గోపాల్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. కార్యక్రమంలో గోపాల్‌పేట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్, కోఆప్షన్ సభ్యులు షాహిద్ పాషా, ఇమామ్‌తో పాటు లక్ష్మణ్, మన్నెవెంకటి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గడపగడపకూ ప్రచారం

సదాశివనగర్ : మండలంలోని ఉత్నూర్, వజ్జపల్లి, భూంపల్లి, పద్మాజివాడి, కల్వరాల్, తిమ్మోజీవాడి, సదాశివనగర్, మర్కల్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని శుక్రవారం ప్రచారం చేశారు. జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్‌కు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడపకూ ప్రచారం నిర్వహించారు.

6 గ్యారంటీలను అమలు చేసి తీరుతాం

- కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి
6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్‌రెడ్డి ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడారు. పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. వారి వెంట నాయకులు వెనిగళ్ళ సునీల్ కుమార్, బర్ల మధు, నజీర్, సాయిలు, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ టౌన్ అధ్యక్షులు

నవతెలంగాణ-రామారెడ్డి
రామారెడ్డి టౌన్ బిజెపి అధ్యక్షులు అంబాయి దేవదాసు గురువారం రాత్రి బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు సమక్షంలో చేరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మగౌడ్, కాంగ్రెస్ నాయకులున్నారు.

రేపు ఆర్యవైశ్య సంఘంలో సామూహిక సత్యనారాయణ వ్రతం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
మండలంలోని గోపాల్‌పేట్‌లో రేపు మండల ఆర్యవైశ్య సంఘం భవనంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్నట్లు నంగునూరు మాణిక్యం తెలిపారు. 108 జంటలతో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. 108 జంటలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.


రంగోలి ద్వారా ఓటు హక్కు వినియోగంపై అవగాహన



నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్రంలోని పోచమ్మగల్లీలో వడ్డేవార్ ధనశ్రీ ఇంటి ముంగిట్లో రంగోలి ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ ముగ్గువేసింది. ఎన్నికలంటే ప్రజాస్వామ్య పండుగ అని ఈ నెల 13వ తేదీన అందరూ తప్పకుండా ఓటు వేయాలని కోరుతూ ఎన్నికల కమిషన్ చిహ్నంతో చక్కటి ముగ్గు వేసింది. ఈ నెల 13వ తేదీ వరకు ప్రతి రోజు ఓటు హక్కు ప్రాధాన్యత తెలుపుతూ ముగ్గు వేసి అవగాహన కల్పిస్తానని చిన్నారి ధనశ్రీ వివరించింది. ధనశ్రీ ముగ్గును పలువురు అభినందనలు తెలియజేశారు.

రాజ్యాంగ రక్షణ కోసం ఏకమవుదాం

- బీసీ, ఎస్సీ సంఘాల జిల్లా నాయకులు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్
రాజ్యాంగ రక్షణ కోసం బహుజనులమంతా ఏకమవుదామని బీసీ, ఎస్సీ సంఘాల జిల్లా నాయకులు అన్నారు. శుక్రవారం 'ప్రమాదంలో భారత రాజ్యాంగం' కరపత్రాలను ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగ విధానాలకు విరుద్ధంగా పనిచేస్తూ 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ అహంకారంతో మాట్లాడుతున్న బిజెపి పార్టీని మట్టుపెట్టాలంటే బహుజనులమంతా ఏకమై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ సర్కార్ కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేక నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు వాళ్లకు అమ్మి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నారన్నారు. బీసీ జనాభా గణనను మోడీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించి బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్‌కు డిపాజిట్ దక్కకుండా చేయాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. బడుగు బలహీనవర్గాలు బాగుపడాలంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని మదినిండా మనువాదం నింపుకొని భారతదేశానికి ప్రమాదకరంగా మారిన బిజెపి యువకుల మదిలో విషబీజాలు నాటి సబ్బండ కులాలకు సబ్బండ వర్గాలకు సమాన హక్కులు కల్పించే భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటూ ప్రమాదకరంగా మారిన బిజెపి పార్టీని ఓడిద్దాం పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి ప్రమాదమని తెలిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బడుగు బలహీన వర్గాలమంతా ఐక్యమై బిజెపిని ఓడిస్తామని బీసీ, ఎస్సీ జిల్లా నాయకులు అన్నారు. కార్యక్రమంలో సాయికుమార్, సాప శివరాములు, కొత్తపల్లి మల్లన్న, బాగన్న, సుదర్శన్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్య మీద దాడి అమానుషం

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శంకర్


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి
చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో బీసీ టైగర్ ఆర్.కృష్ణయ్యపై జరిగిన దాడిని కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ తెలిపారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, సమానత్వం ప్రతి ఒక్కరికీ సమానమేనని తెలిపారు. ఎవరైనా ఏ పార్టీలకైనా మద్దతు తెలుపుకునే స్వేచ్ఛ ఉందని, కాబట్టి కృష్ణయ్య ఆయనకు నచ్చిన పార్టీకి సపోర్టు చేస్తుంటే వ్యతిరేక వర్గాలు ఆయనపై దాడిని చేయడం తగదన్నారు. ఆర్.కృష్ణయ్యకు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని, రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు రాజకుమార్, మహిళా అధ్యక్షురాలు మంజుల, మీడియా ఇంచార్జి రాజేందర్, కామారెడ్డి టౌన్ ఉపాధ్యక్షులు సంగాగౌడ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కాన్స్టెన్సీ ఇంచార్జ్ శ్రావణ్ కుమార్‌గౌడ్, భిక్కనూర్ జనరల్ సెక్రెటరీ నీరుడి స్వామి, అరుణ, రవికాంత్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులు సైనికుల్లా పని చేయండి

- మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని
మరో మూడు రోజులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అవకాశం ఉందని, మూడు రోజులు సైనికుల్లా పని చేయాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చందూర్ మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఓటర్ ఇంటింటికి వెళ్లి కారుగుర్తును అభ్యర్థి గాలి అనిల్ కుమార్ పేరును తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్యాక్స్ ఛైర్మన్ ప్యారం అశోక్, ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, మాజీ తాజా సర్పంచ్‌లు సాయరెడ్డి, సత్యనారాయణ, దాసరి గంగారాం, దేవిసింగ్, రవి, మండలాధ్యక్షులు మూడ్ అంబర్‌సింగ్, పలు గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బసవ జయంతి వేడుకలు


జుక్కల్ : పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


కోటగిరి : చిత్రపటానికి నివాళి..

నవతెలంగాణ-జుక్కల్/కోటగిరి
మండలంలోని పలు గ్రామాలలో అక్షయ తృతీయ సందర్భంగా బసవేశ్వర జయంతి వేడుకలను వీరశైవ లింగాయత్‌లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పడంపల్లిలో గ్రామస్తులు కలశాలతో ఖోరీ బసవన్న వద్దకు భారీగా ర్యాలీగా వెళ్లి పూజలు నిర్వహించారు. జుక్కల్ మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూలమాల వేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పెద్ద గుల్లా, హంగర్గ, పెద్దఎడ్గి, ఖండేబల్లూర్, దోస్పల్లి, డోన్గాం, గుండూర్‌లో చిత్రపటాలకు పూజలు చేశారు. అన్నదానం నిర్వహించారు.

కోటగిరి : మండలంలోని లింగాపూర్ గ్రామంలో లింగాయతుల ఆరాధ్య దైవం సమసమాజ స్థాపకుడు బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్‌రెడ్డి పాల్గొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులుగా నీటి ఎద్దడి..

- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా


ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్ర మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రథంగల్లీ ప్రాంత ప్రజలకు సరఫరా అయ్యే బోరుమోటర్ కాలిపోవడంతో గత మూడు రోజులుగా నీటి ఎద్దడి ఏర్పడింది. కుళాయిల ద్వారా నీటి సరఫరా అందకపోవడం మూడు రోజుల నుంచి గల్లీ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్య తీర్చడానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు సహకరించి నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించారు. శుక్రవారం ఉదయం జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. రథంగల్లి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు నీటిఎద్దడి సమస్య గురించి ప్రజలు వివరించారు. కాలిపోయిన మోటార్‌ను 24 గంటల్లో మరమ్మతులు చేయించి నీటి సమస్య తీరుస్తానని హామీనిచ్చారు. నీటి ఎద్దడి ఎక్కడా ఏర్పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.